## ఫైళ్ల కుంభకోణంలో సీనియర్ ఆడిటర్ సతీశ్ అరెస్టు

వరంగల్, అక్టోబర్ 30 : ఫోర్జరీ సంతకాలతో బోగస్ ఫైళ్లు సృష్టించి రూ. 2.31 కోట్లు కొల్లగొట్టిన కేసులో బల్దియా సీనియర్ ఆడిటర్ జన్నం సతీశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కోర్టు రిమాండ్ విధించగా, సతీశ్‌ను పరకాల సబ్ జైలుకు తరలించారు. 2007లో కారుణ్య నియామకం కింద జూనియర్ ఆడిటర్‌గా మహబూబాబాద్ ఆడిట్ కార్యాలయంలో ఉద్యోగంలో చేరిన జన్నం సతీశ్ 2018 వరకు అక్కడే పనిచేశారు. 2019లో గ్రేటర్ కార్పొరేషన్‌లో ప్రీ ఆడిట్ సెక్షన్‌లో సీనియర్ ఆడిటర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. బోగస్ ఫైళ్ల కుంభకోణంలో బండా అన్వేష్, జూనియర్ అకౌంట్స్ అధికారి ఉమాకాంత్, జన్నం సతీశ్ ప్రజాధనాన్ని దోచుకున్నారు. ఇప్పటికే జూనియర్ అకౌంటెంట్ ఉమాకాంత్ పరకాల జైలులో ఉన్నారు. ప్రస్తుతం సతీశ్‌ను పరకాల జైలుకు తరలించారు.

బండా అన్వేష్ ఇద్దరు చెల్లెళ్లతో పాటు ఐదుగురు స్నేహితులను మట్టెవాడ పోలీసులు అరెస్టు చేశారు. దోచుకున్న రూ.2.31కోట్ల ప్రజాధనాన్ని అన్వేష్ ఇద్దరు చెల్లెళ్లు బండా వీణ, బండా జ్యోత్స్న అకౌంట్లతో పాటు స్నేహితులు అడ్డ నరేశ్, పసుల పునేందర్, కొలిపాక సాయికృష్ణ, వెలకంటి రమణాచారి అకౌంట్లలోకి మళ్లించి డ్రా చేయడంతో వారిని పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర: 9030585133
KMM-10471

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

CHANGE OF NAME
I, the under signed NARAGANI VENKATAIAH (New Name) previously called NARAGONI VENKATAIAH (Old Name) and Residing at H.No. 2-21, Palampeta, Venkatapur, Mulugu Dist. T.S. India, and solemnly declare.

PASSPORT MISSING
I, Thummala Sunil Kumar S/o Thummala Sachidooda Reddy, Age: 56 yrs, Lost my Passport No. B24194B1 While Copying the Xerox Center at Subedari, Hanamkonda On 10-09-2023. And not tracedout till today. If anyone see my Passport please inform R/o H.No. 1-8-243/A, Flat No. 501, Kishore Bhavan, Balasamudram, Hanumakonda Dist.

మీ ఆదాయం, మీ చేతుల్లో
★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నెలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-13453

PLOT FOR SALE
★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరాలను కోరవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

- పకడ్బందీగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు
- ఎన్నికల విధుల్లో 5వేల మంది పోలీసులు
- ఇప్పటివరకు రూ.4.55కోట్ల నగదు జప్తు
- లైసెన్స్ తుపాకులన్నీ స్వాధీనం
- 4,078 మంది పాత నేరస్తుల బైండోవర్
- 'నమస్తే' ఇంటర్వ్యూలో సీపీ అంబర్ కిశోర్ ఝా

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



సుబేదారి, అక్టోబర్ 30 : ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా కోరారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు, బందోబస్తు వివరాలను 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

**నమస్తే : ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత పోలీసు శాఖ తీసుకున్న చర్యలు?**

సీపీ : కమిషనరేట్ పరిధిలో పకడ్బందీగా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలు చేయడానికి డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బందిని అలర్ట్ చేసి, క్షేత్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించాం. నగదు, మద్యం పంపిణీకి అడ్డుకట్ట వేయడానికి చెక్ పోస్టులను ఏర్పాటు చేశాం. వరంగల్, హనుమకొండ, జనగామ కలెక్టర్లతో (జిల్లా ఎన్నికల అధికారులు) ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నాం. ఈ మూడు జిల్లాల్లో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తి స్థాయిలో, మూడు పాక్షికంగా ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో నియోజకవర్గాల రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్లతో కలిసి పోలీసు నోడల్ ఆఫీసర్లు(ఏసీపీ స్థాయి) సమన్వయంతో పని చేస్తున్నారు. 'సి విజిల్' యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రచార సభలు, సమావేశాల కోసం 'సువిధ' యాప్ ద్వారా అనుమతులు ఇస్తున్నాం. ఆర్‌వో అనుమతి లేకుండా ఎన్నికల ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తాం.

**నమస్తే : స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, నమోదు చేసిన కేసుల వివరాలు?**

సీపీ : జనగామ జిల్లా సరిహద్దు పెంబర్తి, మహబూబాబాద్ జిల్లా సరిహద్దు ఖానాపురం, కరీంనగర్ జిల్లా సరిహద్దు పెంచికలపేట, ములుగు జిల్లా సరిహద్దు కటాక్షపూర్‌తో పాటు కమిషనరేట్ పరిధిలోని మొత్తం 10 చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం. ఈ నెల 9 నుంచి 29వ తేదీ వరకు 165 మంది నుంచి రూ.4,55,05,812 నగదు, 2,609 లీటర్ల మద్యం (రూ.15.64లక్షలు), రూ.7.36లక్షల విలువైన గుడుంబా, పటిక, 5.990 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నాం. తగిన ఆధారాలు చూపించిన 50 శాతం మందికి జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా నగదు తిరిగి ఇచ్చాం. ఎన్నికల సామగ్రికి సంబంధించి 17 కేసులు నమోదు చేశాం. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ముందస్తుగా 4,038 మంది పాత నేరస్తులను బైండోవర్ చేశాం. నగదు, మద్యం స్వాధీనంలో రాష్ట్రంలో కమిషనరేట్ ఐదో స్థానంలో ఉన్నది.

**నమస్తే : శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకున్న చర్యలు?**

సీపీ : ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. 100 డయల్ ద్వారా లేదా 8712685257 వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేస్తే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తాం. సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. ఇప్పటి వరకు 12 కేసులు నమోదు చేశాం. సోషల్‌మీడియాలో వివాదాస్పద పోస్టులు పెట్టినా కేసులు నమోదు చేస్తాం. ఈ పోస్టులపై ఆర్‌వోకు ఫిర్యాదు చేయాలి. ఆర్‌వో ఆదేశాల మేరకు పోలీసు శాఖ చర్యలు తీసుకుంటుంది. వరంగల్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 2,125 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో 6 పోలింగ్ స్టేషన్లు సమస్యాత్మక, 35 అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఇప్పటికే కమిషనరేట్ పరిధిలోని 45 పోలీసు స్టేషన్లలో చాలా వాటిని సందర్శించాను. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశాను. చాలా చోట్ల 6 కేంద్ర పారామిలటరీ బలగాలతో కవాతులు నిర్వహించాం.

**నమస్తే : బందోబస్తు కోసం ఎంత మంది పోలీసులను నియమిస్తున్నారు?**

సీపీ : కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడం కోసం తగిన భద్రత ఏర్పాటు చేస్తున్నాం. ఎన్నికల బందోబస్తు కోసం కేంద్రం నుంచి 18 పారా మిలటరీ బలగాలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆరు కంపెనీలు వచ్చాయి. కమిషనరేట్, రాష్ట్ర పోలీసు శాఖ నుంచి మరో 2,500 పోలీసులు ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుగడానికి అన్ని రాజకీయ పక్షాలు, ప్రజలు సహకరించాలని కోరుతున్నాం.

## నగదు, బంగారం స్వాధీనం

ధర్మసాగర్, అక్టోబర్ 30 : మండలంలోని రాంపూర్ వద్ద సోమవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా నగదు, బంగారం స్వాధీనం చేసుకున్నామని కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ పేర్కొన్నారు. హనుమకొండ మండలం అమరావతి నగర్‌కు చెందిన తిర్నల శ్రీనివాస్ వద్ద నుంచి 8.61 గ్రాముల బంగారం, రూ.లక్ష, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన విక్రమ్ వద్ద నుంచి రూ. 1,09,800 పట్టుకున్నామన్నారు. వీటిని జనగామ జిల్లా అధికారులకు అప్పగించామన్నారు. సీఐ సార్ల రాజు, ఎస్సైలు దివ్య, రాజు ఉన్నారు.

**పరకాలలో రూ.3 లక్షలు..**

పరకాల : ఎలాంటి రుజువులు లేకుండా తరలిస్తున్న రూ.3లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ జూపల్లి వెంకటరత్నం తెలిపారు. పరకాల శివారులోని చలివాగు చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో గోరికొత్తపల్లి మండలం రాజక్కపల్లి గ్రామానికి చెందిన రాపర్తి విజయ, బందెల రూప, కళ్లెపు సునీత రూ.3లక్షల నగదును ఆటోలో తీసుకెళ్తున్నారు. నగదుకు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని రిటర్నింగ్ అధికారి ద్వారా ట్రెజరీకి పంపినట్లు తెలిపారు.

## రైతుల ఆధార్‌కార్డు ప్రామాణీకరణ తప్పనిసరి

నెక్కొండ, అక్టోబర్ 30 : నెక్కొండలోని దుర్గా కాటన్ ఇండస్ట్రీస్, భవానీ కాటన్ ఇండస్ట్రీస్‌లో పత్తి కొనుగోళ్ల కోసం జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా మార్కెటింగ్ అధికారి పాలకుర్తి ప్రసాదరావు సోమవారం పరిశీలించారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి సీహెచ్ కృష్ణమీనన్‌తో కలిసి పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాట్లపై మిల్లు యజమానులతో చర్చించారు. ఆధార్‌కార్డు ప్రామాణీకరణ జరిగిన రైతుల నుంచే పత్తి కొనుగోలు చేస్తామన్నారు. పత్తి తేమ 8శాతం వరకు ఉంటే రూ.7020, 9 శాతం ఉంటే 6949.40, తేమ 12శాతానికి మించితే సీసీఐ కొనుగోలు చేయదన్నారు.

## నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి, అక్టోబర్ 30 : భారతీయ స్టేట్ బ్యాంకు, గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ నిరుద్యోగ యువకులకు సీసీ టీవీ ట్రైనింగ్ (ఇన్‌స్టాలేషన్)లో 13 రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ బాస రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. వయసు 18 నుంచి 45 సంవత్సరాల్లోపు ఉండాలని, తెలుగులో రాయడం, చదవడం రావాలన్నారు. తెల్ల రేషన్‌కార్డుదారులు 4 ఫొటోలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలతో సంస్కృతి విహార్ టీటీడీసీ, హసన్‌పర్తిలో వచ్చే నెల ఐదో తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9704056522, 9849307873, 6281260878,9849108934 నంబర్లలో సంప్రదించాలని కోరారు.



మంత్రి ఎర్రబెల్లికి నామినేషన్ ఖర్చులకు విరాళం ఇస్తున్న రిటైర్డ్ టీచర్లు

## మంత్రి ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు విరాళం

పర్వతగిరి, అక్టోబర్ 30 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నామినేషన్ ఖర్చుల కోసం మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు రూ.10 వేలు విరాళంగా అందజేశారు. సోమవారం పర్వతగిరిలోని మంత్రి స్వగృహంలో ఆ మొత్తాన్ని అందించారు. మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. మంత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## త్వరగా గండి పూడ్చి రైతులకు నీరందించాలి

శాయంపేట, అక్టోబర్ 30 : మండలంలోని చలివాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వకు పడిన గండిని త్వరగా పూడ్చివేయాలని ప్రజాప్రతినిధులు కోరారు. సోమవారం కాల్వకు పడిన గండిని ఏఈ అమృత్ పరిశీలించారు. కొప్పుల సర్పంచ్ గోలి మాధురీమహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్ ఏఈతో మాట్లాడారు. ప్రస్తుతం వరికి నీరివ్వాల్సిన అవసరం ఉండడంతో ఇసుక సంచులను వేసి తాత్కాలికంగా అడ్డు గోడ పెట్టాలని చెప్పారు. వీలైనంత త్వరగా గండిని పూడ్చి నీరివ్వాలని సర్పంచ్ కోరారు. వీరి వెంట ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సామల మధుసూదన్, జీపీ ఎలక్ట్రికల్ కమిటీ చైర్మన్ బేతి ఆదిరెడ్డి, తిరుపతిరెడ్డి ఉన్నారు.

## 3 నుంచి నామినేషన్ల స్వీకరణ

ఖిలావరంగల్, అక్టోబర్ 30 : నామినేషన్ల స్వీకరణలో డిజిటల్ గడియారం ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నామినేషన్ల ప్రక్రియ వచ్చే నెల 3 నుంచి ప్రారంభమవుతుందన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో 2,036 మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటారన్నారు. నామినేషన్లు దాఖలు చేయడానికి అభ్యర్థి సహా ఐదుగురు సభ్యులకు మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థి కాన్వాయ్‌కి 100 మీటర్ల బయట వరకు అనుమతి ఉన్నదన్నారు. వరంగల్, వర్ధన్నపేట, నర్సంపేట ఆర్వోలు రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణి, ఎంసీసీ నోడల్ అధికారి పశుసంవర్ధక శాఖ జేడీ బాలకృష్ణ, ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి పుష్పలత, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.